
**జర్నలిస్టుల ఉద్యమం ఉధృతం**




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

**గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 174 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 20 జూన్ 2026


# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

## - నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు






- తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత
- విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ
- ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూనతకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని మిగతా2లో...

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

- మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్
- జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్



**హైదరాబాద్,జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కార్యాల యాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం శుక్రవారం ప్రత్యేక పూజా మిగతా2లో...

# 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

- ధాన్యం నిల్వ వ్యవస్థ ఆధునీకరణకు చర్యలు
- ప్రస్తుత కొనుగోలు వ్యవస్థ కొనసాగుతుంది
- ఎస్‌హెచ్‌జీలు, పీఏసీఎస్‌ల పాత్ర యథాతథం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ధాన్యం నిల్వ వ్యవస్థను మరింత శాస్త్రీయంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో 20 ప్రాంతాల్లో అత్యాధునిక సైలోల ఏర్పాటుపై ప్రభుత్వం పరిశీలన చేస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ధాన్య నిల్వ, రవాణా రంగానికి చెందిన ప్రముఖ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు ప్రతి ఏడాది పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిల్వ సామర్థ్యాలను కూడా పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. అందులో మిగతా2లో...


# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

- నాణ్యమైన యంత్రాలను సమకూర్చాలి
- బాయిబాట కార్యక్రమానికి శ్రీధర్ బాబు ఆటంకాలు
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు




# భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

- రాష్ట్రంలో దశల వారీగా భూముల రీసర్వే
- వచ్చేనెల నుంచి తొలిదశలో 2240 గ్రామాల్లో ప్రారంభం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూ సమస్యలు, భూవివాదాలు లేని తెలంగాణను నిర్మించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో భూ సర్వే నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని వచ్చే నెల నుంచి దశల వారీగా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలుండగా తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల నుంచి 70 గ్రామాల చొప్పున మొత్తం 2240 మిగతా2లో...



# కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

- కాంగ్రెస్‌ది రైతు వ్యతిరేక విశ్వాస ఘాతక ప్రభుత్వం
- రాహుల్ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌కు చెల్లుచీటీ
- రైతులపై విషం కక్కిన సిఎం రేవంత్ రెడ్డి
- రెండు బస్తాల యూరియాతో మిర్చి రైతులు ఏం కాను
- మీడియా సమావేశంలో ప్రభుత్వంపై హరీష్ విమర్శలు

**సిద్దిపేట,జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రం కనీస మద్దతు ధర నిర్ణయించిన పంటలను మాత్రమే కొంటామంటే ఇక మీరెందుకని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. పేపర్ లెస్ కేబినెట్ అన్నారని.. కానీ మీది విశ్వాసం లేని కేబినెట్ అని అభివర్ణించారు. మీది విశ్వాఘాతుక ప్రభుత్వమని రేవంత్ రెడ్డి సర్కారుపై నిప్పులు చెరిగారు. పంట కొనుగోలుపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష మిగతా2లో...

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

- మాఫియా నాయకుడిగా రేవంత్ వ్యవహార శైలి
- కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు
- మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని ఒక మాఫియాతో పోల్చారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని మిగతా2లో...

# మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

- స్కూల్ పిల్లల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత
- స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జనార్



**హైదరాబాద్,జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం మిగతా2లో...

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం కేంద్రంగానే తెలంగాణలో సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలపై జనసేన నాయకత్వం దృష్టి సారించనుంది. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాల గురించి ప్రస్తావించడం, అలాగే హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస పరిణామాలు జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయ ఉత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని పవన్ భావిస్తున్నారు. ఈ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంతో తెలంగాణ రాజకీయాల్లో జనసేన తన తదుపరి పొలిటికల్ రోడ్ మ్యాప్‌ను ఎలా సిద్ధం చేసుకోబోతోందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సైలోల ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ప్రారంభ దశలో 50 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో సైలోల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసే అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. సైలోలు ప్రస్తుతం అమలులో ఉన్న ధాన్యం కొనుగోలు, నిల్వ వ్యవస్థలకు ప్రత్యామ్నాయం కాదని, వాటికి అనుబంధంగా పనిచేసే ఆధునిక మౌలిక వసతులుగా ఉపయోగ పడతాయని స్పష్టం చేశారు.'తెలంగాణలో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లలో స్వయం సహాయక సంఘాలు, ఇకేపీ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. భవిష్యత్తులో కూడా వారి పాత్ర కొనసాగుతుంది. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత కొనుగోలు వ్యవస్థను కొనసాగిస్తూనే ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేస్తాం' అని మంత్రి తెలిపారు. పంట కోతల అనంతరం నిల్వ నష్టాలను తగ్గించడం, ధాన్యం నాణ్యతను పరిరక్షించడం, రవాణా వ్యవస్థను వేగవంతం చేయడం, సరఫరా గొలుసును మరింత సమర్థవంతంగా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. సమావేశంలో పాల్గొన్న సాంకేతిక నిపుణులు ఆధునిక సైలోల ద్వారా ధాన్యం స్వీకరణ నుంచి నిల్వ, రవాణా వరకు మొత్తం ప్రక్రియను ఆటోమేటెడ్ పద్ధతిలో నిర్వహించవచ్చని వివరించారు. డిజిటల్ నాణ్యత పరీక్షలు, యాంత్రిక అన్‌లోడింగ్, సెన్సార్ ఆధారిత పర్యవేక్షణ, శాస్త్రీయ నిల్వ విధానాల ద్వారా ధాన్య నాణ్యతను దీర్ఘకాలం కాపాడవచ్చని తెలిపారు. ÷-రస్తుతం కొనుగోలు కేంద్రాలు, నిల్వ కేంద్రాల వద్ద ఎదురవుతున్న కార్మికుల కొరత, రవాణా ఆలస్యం వంటి సమస్యలకు కూడా ఈ వ్యవస్థ సమర్థవంతమైన పరిష్కారం చూపగలదని మంత్రి అభిప్రాయపడ్డారు. ల్గ÷ల్వే అనుసంధానంతో కూడిన ఆధునిక లాజిస్టిక్స్ వ్యవస్థ ద్వారా ధాన్యాన్ని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు, దేశవ్యాప్తంగా వినియోగ కేంద్రాలకు వేగంగా తరలించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో సైలోల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలు, నిల్వ సామర్థ్యాలు, పెట్టుబడి వ్యయం, అమలు విధానాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత సంస్థలను ఆదేశించారు.'ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా, పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేసి రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యంగా సాంకేతికతను వినియోగిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని.. అది అతని జీవనాధారమని ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈ రీ-సర్వే కార్యక్రమం చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారంగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, ఉపసంఖ్యలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దులు మారడం వల్ల అనేక ప్రాంతాల్లో భూముల అసలు హద్దులపై స్పష్టత లేకుండా పోయిందన్నారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం సమగ్ర రీ-సర్వే చేపడుతోందని తెలిపారు. భూ వివాదాల పరిష్కారంలో భాగంగా రాష్ట్రంలో నిజాం కాలం నుంచి నక్షాలు లేని 378 గ్రామాలను గుర్తించామని, వాటిలో ఇప్పటికే 5 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి భూదార్ నంబర్లు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన 373 గ్రామాల్లో కూడా రోవర్స్ వంటి ఆధునిక సాంకేతికతతో సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు పూర్తిగా స్వస్తి చెబుతున్నామని మంత్రి తెలిపారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 411 రోవర్స్ కొనుగోలు చేయగా, త్వరలో మరో 400 రోవర్స్ కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించను న్నట్లు మంత్రి తెలిపారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూదార్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం అవి 2 కోట్ల 29 లక్షలకు పెరిగాయని రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందన్నారు. రీ-సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన మానవ వనరులను ప్రభుత్వం సమకూర్చిందని, 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి లైసెన్సులు జారీ చేశామని, భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది సర్వేయర్లను నియమించామని చెప్పారు. రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి కమతానికి ఖచ్చిత మైన సరిహద్దులు, ప్రత్యేక పటాలు సిద్ధమవుతాయని, తద్వారా భూ యాజమాన్యంపై ఎలాంటి వివాదాలకు తావు ఉండదన్నారు. భూ భారతి చట్టం ద్వారా సాగు భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే పటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో రీ-సర్వే ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారనున్నాయని తెలిపారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

రోజులవుతున్నా ఇచ్చిన గ్యారంటీల ఊసే లేదు. దీనిపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే అడ్డమైన తిట్లు తిడుతున్నారు. వంద రోజుల్లో పిల్లలు పుడతారా అంటూ వింత మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టుకుంటూ తిరిగితే చాలు, పాలన చేయనక్కర్లేదు అనే చందాన సీఎం వ్యవహార శైలి ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన పనులకు రిబ్బన్లు కట్ చేయడానికి సీఎం తన జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి శూన్యమైందని, కేవలం అప్పులే పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ కొద్ది కాలంలోనే ప్రభుత్వం దాదాపు 4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదు గాని, 'హైడ్రా' పేరుతో ఉన్న ఇళ్లను మాత్రం నిర్దాక్షయంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను 'దండుపాళ్యం ముఠా'తో పోల్చిన ఆయన, ఈ ప్రభుత్వాన్ని ఒక మాఫియా నడుపుతోందని, ఆ మాఫియాలో రేవంత్ రెడ్డి ఒక పిల్ల నాయకుడు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దగ్గర గోనెసంచులు కూడా లేవని, ఆ సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయని విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన 'రైతుబంధు' డబ్బు బంద్ అయిపోయిందని, ఆ పైసలన్నీ రాహుల్ గాంధీ ఖాతాలో 'టింగ్ టింగ్' అని పడుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, రైతులు ధాన్యం కుప్పలపైనే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మంచి, చెడు ఏంటో పూర్తిగా అర్థమైందన్న కేటీఆర్, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలంతా కథానాయకులు కావాలని పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి ప్రజలు , బిఆర్ఎస్ కార్యకర్తలు ఎటువంటి రౌడీలు, గుండాలకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పరంగా నిలబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

**పెద్దపల్లి,జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):**బాయి బాట' కార్యక్రమం చేపడితే రాజకీయంగా తమను అడ్డుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు పోలీసులను ఏర్పాటు చేశారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఎంత అడ్డుకుంటే అంత బలంగా ముందుకు సాగుతామన్నారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును కవిత సందర్శించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఉద్యోగులకు సౌకర్యాలు, సరైన యంత్రాలు, పనిముట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో క్వాలిటీ యంత్రాలు లేవు.. వారి భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని ఎండగడుతూ ఆమె వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సింగరేణి కార్మికుల క్షేమమే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన కవిత.. ప్రస్తుతం సింగరేణిలో కార్మికులకు కనీస నాణ్యత కలిగిన యంత్రాలు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే బొగ్గు గని కార్మికుల భద్రతను ప్రస్తుత ప్రభుత్వం గాలికొదిలేసిం దని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావే కాపాడుతున్నారు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. తాము సింగరేణి ప్రాంతాల్లో పర్యటిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు కావాలనే తమ పర్యటనలను అడ్డుకుం టున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకుంటూ, ఈ వ్యవహారం ద్వారా శ్రీధర్ బాబు రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు.


# కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

(మొదటి పేజీ తరువాయి)

నేత రాహుల్ గాంధీ జన్మదినం నాడు రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషం కక్కారని మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్‌లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. ఆయన జన్మదినం రోజే ఆ డిక్లరేషన్‌ను తెలంగాణ సీఎం బొందపెట్టారని హరీశ్ రావు విమర్శించారు. ధాన్యం ఏదైనా కనీస మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇస్తామని నాడు రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా ప్రకటించారని గుర్తు చేశారు. కానీ అందుకు భిన్నంగా కేంద్రం చెప్పిందే కొంటాం.. ఎంత కొనమంటే అంతే కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెలిపారు. తన బాధ్యత నుంచి తప్పించుకుంటుందంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం కొన్నా కొనకపోయినా.. అన్ని పంటలు కొన్నది కేసీఆర్ ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన నిర్ణయం మార్చుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేంద్రం ఎంఎస్‌పి ప్రకటిస్తుంది తప్ప మక్కలూ, జొన్నలు కొనదా? అని అసహనం వ్యక్తం చేశారు. పప్పు దినుసులు, వేరుశనగ 25 శాతం మాత్రమే కేంద్రం కొనుగోలు చేస్తుందన్నారు. అంటే మిగతా పంటను రైతులు బయట అమ్ముకోవాలా? అని ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. దళారుల దయాదక్షిణ్యంపై రైతులు ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రం కొంటుందని.. మిగతా పంటను రైతులు ఏం చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలంటున్న రైతులకు ప్రభుత్వం భరోసా ఇస్తుందా అని అడిగారు. తడి గుడ్డతో రైతుల గొంతును రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోస్తుందన్నారు. రైతులు జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా మాత్రమే.. అదీ నెలకు ఒకటి చొప్పున ఇస్తారట అంటూ ఆయన ఆందోళన చెందారు. రైతులంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని మంత్రులను ఆయన ప్రశ్నించారు. యూరియా ఇచ్చే తెలివి కూడా లేదా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. మిర్చి రైతులు ఎకరాకు ఐదారు యూరియా బస్తాలు వాడుతారని.. మరి మీరు రెండే ఇస్తే మిగతాది ఎట్లా అని ప్రశ్నించారు. కేంద్రం 30 శాతం యూరియా ధరలు పెంచిందని వివరించారు. రెండు బస్తాల ఆలోచన విరమించుకోవాలని ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. 45 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయిల రైతు బంధు ఇస్తామన్నారని.. 90 రోజులు అయ్యిందని.. ఇప్పటికీ రైతుల ఖాతాల్లో నగదు మొత్తం పడలేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు అన్నారని చెప్పారు. 2024-25 వానాకాలం పంటకు ఒక్క రూపాయి ఇవ్వలేదని.. పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు.ల్గ÷తుబంధు కింద కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం 5 పంటలకు రైతులకు రూ.29,358 కోట్లు బకాయి పడ్డిందని అన్నారు. రైతు బీమా ఆగలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పారని గుర్తు చేశారు. మరి ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు రైతు బీమా ఆగిందా? లేదా చెప్పాలని మంత్రులను ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. దీనిపై చర్చకు ఏ ఊరుకైనా పోదాం వస్తారా అని మంత్రులకు ఆయన సవాల్ విసిరారు.మొత్తం రాష్ట్రంలో 7,600 మందికి బీమా రాలేదని గణాంకాలతో సహా హరీశ్‌రావు వివరించారు. ఎందుకు భీమా రావడం లేదంటే.. ప్రభుత్వం ప్రీమియం కట్టలేదన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం మీరు కేబినెట్‌లో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పంటలు యథావిధిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. తప్పుడు నిర్ణయం తీసుకున్నందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని రేవంత్ సర్కార్‌ను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)



నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**నడికూడ, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):**గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండలం ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్మారం, రామకృష్ణాపురం, కంటాత్మకూర్, సర్వాపురం, కౌకొండ గ్రామాల్లో ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డీజేలు, కోలాటాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే, గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులు కొందరు నాయకులు, కాంట్రాక్టర్లకే పరిమితమయ్యాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.గతంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత



ఇస్తున్నామని, ప్రతి వార్డులో ప్రజల అవసరాల మేరకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శలు చేసిన ఆయన, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన వారు ఇప్పుడు కుట్టు మిషన్ల పంపిణీ ద్వారా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం సన్న బియ్యం



పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, రూ.2 లక్షల లోపు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, సన్న వడ్లకు బోనస్, వడ్డీ లేని రుణాలు, ఆత్మీయ భరోసా వంటి పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి తదితర పథకాలు కూడా పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని చెప్పారు.

# జర్నలిస్టుల ఉద్యమం ఉధృతం



### రెండవ రోజు తహశీల్దార్‌కు వనతి పత్రం

### సమస్య పరిష్కారమయ్యే వరకు ఉద్యమం ఆగదు జర్నలిస్ట్ జేపిసి

**సత్తుపల్లి, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఆర్ సి ఇంచార్జ్ గా పనిచేస్తున్న జర్నలిస్టులకు జిల్లా ఎడిషన్ కార్డులు ఇచ్చి రాష్ట్రస్థాయిలో బస్ పాస్ సౌకర్యం కల్పించాలని సత్తుపల్లి జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ తరపున జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఎమ్మార్వో పున్నం సత్యనారాయణకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా లేని నిబంధనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా జీవో 252 తీసుకొచ్చి ఆర్ సి ఇంచార్జ్ లుగా ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మండల అక్రిడేషన్ కార్డులు ఇచ్చి, జిల్లా బస్సు పాసులు ఇవ్వడం జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. తక్షణమే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకొని నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు జిల్లా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసి బస్సు పాస్, హెల్త్ కార్డ్, జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు మాదిరాజు సుధాకర్, ఎండి షైబుద్దీన్, చిన్నిని బాలకృష్ణ, షేక్ ఖాదర్ బాబా, నిమ్మగడ్డ శ్రీకాంత్, రామిశెట్టి లక్ష్మణరావు, భీమిశెట్టి రాము, బి.వి.రామారావు, తడకమళ్ళ దేవ, బేతి ఆనంద్, కె. సతీష్, రాజేష్ రెడ్డి, కె. బాలాజీ, చీపు గంగాధర్, బొల్లిపోగు సురేష్, గురవయ్య, కొత్తపల్లి సుధాకర్, మునీర్, కాకర్ల జగన్, బల్లెం చిరంజీవి, కోట అశోక్ రాజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బాలురు, బాలికలకు శాశ్వత హాస్టళ్లు ఏర్పాటు చేయాలి

### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డికి వినతిపత్రం

### పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు వసతి సౌకర్యాలు అత్యవసరం

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేముల శేఖర్



**కల్లూరు, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం బాలురు, బాలికలకు శాశ్వత భవన నిర్మాణంతో కూడిన హాస్టల్ వసతి కల్పించాలని కోరుతూ ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డికి కళాశాల ప్రిన్సిపాల్ వేముల శేఖర్, అధ్యాపక బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వేముల శేఖర్ మాట్లాడుతూ కల్లూరు పరిసర గ్రామాల నుంచి ఎంతో మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారని తెలిపారు. హాస్టల్ వసతి లేకపోవడంతో దూర ప్రాంతాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలకు ప్రత్యేక హాస్టల్ సౌకర్యం లేకపోవడం వల్ల అనేక మంది విద్యార్థినులు ఇంటర్మీడియట్ విద్యను మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత భవనాలతో కూడిన హాస్టళ్లు ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంతో పాటు ఉన్నత చదువులు కొనసాగించే అవకాశం లభిస్తుందని తెలిపారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బాలురు, బాలికలకు ప్రత్యేక శాశ్వత హాస్టల్ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పసుమర్తి చందర్ రావు, అధ్యాపక బృందం, పలువురు పాల్గొన్నారు

# స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాంలో భాగంగా సిల్ట్ తొలగింపు పనులను పర్యవేక్షించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్







**కరీంనగర్ టౌన్ జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగర పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపడుతున్న స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాంలో భాగంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ 20వ మరియు 56వ డివిజన్లలో కొనసాగుతున్న సిల్ట్ తొలగింపు పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో నగరంలో నీటి నిల్వలు ఏర్పడకుండా, మురికి కాలువల్లో నీటి ప్రవాహం సజావుగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్, చెత్తను పూర్తిస్థాయిలో తొలగించడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.అధికారులు, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి శానిటేషన్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించిన మేయర్, ప్రజల నుంచి వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తాటి ప్రభావతి, పర్వతం మల్లేశం, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పారిశుధ్య సిబ్బంది మరియు పలు డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల సీనియారిటీ ఉన్న రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడే తీరు ఇదేనా?:

### • బిఆర్ఎస్ నాయకుడు కొక్కిరాల రాకేష్ రావు



**పరకాల, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజకీయాల్లో 40 ఏళ్ల సీనియారిటీ ఉందని చెప్పుకునే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.. మహిళలకు మేలు జరుగుతుంటే కడుపు మంటతో మాట్లాడటం ఆయన సంస్కారానికి నిదర్శనమని బిఆర్ఎస్ నాయకుడు కొక్కిరాల రాకేష్ రావు అన్నారు. వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలపై రేవూరి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా రాకేష్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న ఒక సీనియర్ నాయకుడు ఇలానేనా మాట్లాడేది అని రాకేష్ రావు ప్రశ్నించారు. సీనియారిటీ కేవలం మాటలకేనా, చేతల్లో లేదా అని నిలదీశారు.మహిళలు ఆర్థికంగా ఎదిగి, తమ సొంత కాళ్లపై తాము నిలబడాలనే గొప్ప సంకల్పంతో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని.పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడమే కాకుండా, వారికి ఉచితంగా కుట్టు మిషన్లను కూడా అందిస్తూ వారి బ్రతుకు తెరువుకు మార్గం చూపుతున్నారని.తాము అధికారంలో, ప్రభుత్వంలో ఉండి కూడా మహిళలకు ఇలాంటి మేలు చేయలేని రేవూరి ప్రకాష్ రెడ్డి.. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్వచ్ఛందంగా చేస్తుంటే చూసి తట్టుకోలేక కడుపు మంటతో మాట్లాడుతున్నారని. ప్రజల్లో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే రేవూరి ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్నారని, ఇకనైనా బురదజల్లడం మాని మహిళల అభ్యున్నతికి ఏం చేయాలో ఆలోచించాలని రాకేష్ రావు హితవు పలికారు.

# విత్తన, ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ, పోలీసుల తనిఖీలు



**కల్లూరు, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :**నకిలీ విత్తనాలు అరికట్టేందుకు పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులు ఉమ్మడిగా కల్లూరు మండలంలోని విత్తన, ఎరువులు దుకాణాలలో ఎస్సై హరిత, వ్యవసాయ శాఖ ఏవో రూప ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఏవో ఆధ్వర్యంలో కల్లూరు లోని ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# నారాయణగూడలో శివసేన పార్టీ జెండా ఆవిష్కరణ




**హైదరాబాద్,జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** శివసేన (యుబిటి) పార్టీ 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నారాయణగూడ లోని పార్టీ నగర కార్యాలయం వద్ద పార్టీ జెండాను గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌటే గణేష్ ఎగురవేశారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క్రమశిక్షణగల సైనికుల వలే పనిచేస్తున్న పార్టీనేతలు, ప్రముఖులను ఆయన పూలమాలలతో అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ సంస్థాపనే లక్ష్యంగా శివసేన పార్టీ పోరాడుతుందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధన కోసం బాల్ థాకరే మార్గదర్శనంలో తెలంగాణలో శివసేన పార్టీ పనిచేస్తోందని అన్నారు. శివాజీ ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శనీయమని ఆయన పేర్కొన్నారు. హిందుత్వం కోసం పోరాడే పార్టీ శివసేన మాత్రమేనని అన్నారు. హిందూ దేవాలయాలపై, హిందుత్వంపైన ఎక్కడ దాడి జరిగినా శివసేన పార్టీ ముందుంటుందని అన్నారు. శివసేన పార్టీ కుటుంబ పార్టీ కాదని, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వికాస్ ఠాకూర్, మహేష్ కుమార్, వంశీధర్, అనుదీప్, గోపాల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ, మలేరియా నివారణకు కల్లూరులో 'డ్రై డే ఫ్రై డే'

**● ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి పిలుపు**



**కల్లూరు, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్)** :కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు చేపట్టిన "డ్రై డే ఫ్రై డే" కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించిన కమిషనర్, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, నీటి డ్రములు తదితర ప్రాంతాల్లో దోమల లార్వా పెరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం "డ్రై డే ఫ్రై డే" పాటిస్తూ ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను కాపాడాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, సానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి కోరారు.


# గేదెల దొంగలు రిమాండ్‌కు తరలింపు: తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ



**తల్లాడ, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మేత కోసం వదిలిన గేదెలను దొంగిలించి ట్రాలీ ఆటోలలో తరలించి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను తల్లాడ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లవరం, అన్నారుగూడెం గ్రామాలకు చెందిన రైతులు మేత కోసం వదిలిన గేదెలు కనిపించకుండా పోతున్నాయని ఈ నెల 12న తల్లాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఎన్. వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలు, ఇతర ఆధారాలను పరిశీలించిన పోలీసులు మల్లారం గ్రామానికి చెందిన కటికి శ్రీకాంత్, చౌడా పవన్, దడిపల్లి కాళేశ్వరరావు వ్యసనాలకు బానిసై మేతకు వదిలిన గేదెలను దొంగిలించి ట్రాలీ ఆటోలలో తరలించి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్సై వెంకటకృష్ణ వెల్లడించారు. కేసుకు సంబంధించి మరింత దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో గుట్కా, పాన్, సిగరెట్ల విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు..

**హుజూరాబాద్, జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో విద్యాసంస్థల సమీపంలో గుట్కా, పాన్, సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై పోలీసులు, స్థానిక అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. COTPA-2003 (సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం) నిబంధనలను ఉల్లంఘిస్తూ వ్యాపారం చేస్తున్న దుకాణాలను గుర్తించి హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, స్కూళ్లు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయం చట్టరీత్యా నిషేధమని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భారీ జరిమానాలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు, విద్యాసంస్థల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా విద్యాసంస్థల సమీపంలో గుట్కా, పాన్, సిగరెట్లు లేదా ఇతర పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు లేదా స్థానిక అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. **COTPA చట్టం ఏమి చెబుతోంది?** భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం (COTPA)-2003లోని సెక్షన్-6 ప్రకారం, విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో ఎలాంటి పొగాకు ఉత్పత్తుల విక్రయం చేయరాదు. యువత, విద్యార్థులు చిన్న వయసులోనే పొగాకు అలవాట్లకు బానిసలు కాకుండా నిరోధించడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.



# కరీంనగర్‌లో ఘనంగా శ్రీ మహాశక్తి దేవాలయ షోడశ (16వ) వార్షికోత్సవం

**● ఆధ్యాత్మిక శోభతో పులకించిన దేవాలయం ● దేవాలయం కోరికలు తీర్చే కేంద్రం కాదు.. ఓ ఆధ్యాత్మిక స్ఫూర్తి కేంద్రం. ● ప్రతిరోజు సూర్య నమస్కారం చేయండి.. అంతా శుభం జరుగుతుంది.. ● విడిపోతే పడిపోతాం... కలిసి ఉంటే బలంగా ఉంటాం.. ● వార్షికోత్సవం సందర్భంగా జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వ్యాఖ్యలు..**









**కరీంనగర్ జిల్లా జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ ప్రజల ఆరాధ్య దైవాలు, మహిమాన్విత శక్తి స్వరూపులైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం "శ్రీ మహాశక్తి దేవాలయం". అఖండ భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక శోభతో ఈ దేవాలయ షోడశ (16వ) వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వైభవంగా పూజా కార్యక్రమాలు, అభిషేకాలు జరిగాయి. ఉదయం 4:30 గంటలకు జగద్గురువుల కరకమలాల ద్వారా శ్రీ లక్ష్మీ గణపతి స్వామి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు, అనంతనాగేంద్ర స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 8:00 గంటలకు స్వస్తిపుణ్యాహవాచనం, గణపతి పూజ, అఖండ దీపారాధన, సర్వతోభద్ర మండల పూజలను భక్తిశ్రద్ధలతో జరిపారు. లోక కళ్యాణార్థం లక్ష్మీగణపతి హోమం, రుద్ర సహిత చండీ హోమాలను వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించి, పూర్ణాహుతితో కార్యక్రమాన్ని సంపన్నం చేశారు. ఈ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా భక్తులకు జగద్గురువుల దివ్యోపదేశం చేశారు. శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఆ సందర్భంగా విద్యారణ భారతీయ స్వామి మాట్లాడుతూ "దేవాలయం అంటే కేవలం కోరికలు తీర్చుకునే కేంద్రం కాదు; అది ఒక గొప్ప ఆధ్యాత్మిక స్ఫూర్తి కేంద్రం. ఇక్కడ లభించే ప్రశాంతతను మనం అనుభవంలోకి తెచ్చుకోవాలన్నారు. దైనందిన అలవాట్లలో మార్పు చేసుకోవాలన్నారు. "మనుషులు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండటానికి ప్రతిరోజూ సూర్య నమస్కారాలు ఆచరించాలని, దీనివల్ల మనకు అపారమైన శక్తి లభించడమే కాకుండా, అంతా శుభం జరుగుతుందన్నారు. "సమాజంలో మనం విడిపోతే పడిపోతాం.. అదే కలిసి ఉంటే బలంగా ఉంటాం. ఐక్యమత్యమే మహా బలం, ఇదే ధర్మ మార్గం" అన్నారు. మహిళలకు కూడా పై నినాదం వర్తిస్తుందన్నారు. ఎందుకంటే మహిళలు తమ వెంట్రుకలను గట్టిగా అల్లుకొని ముడి వేసుకుంటే వెంట్రుకలు బలంగా ఉంటాయని, లేదు ఫ్యాషన్ కోసం విరబోసుకునే విధంగా చేస్తే జుట్టు రాలిపోయి బలహీన పడతారని స్వామీజీ సందర్భంగా అన్నారు. తలకు నూనెకి పెట్టుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నడవాలన్నా, వాహనాలు నడవాలన్నా ఆయిల్ ప్రాముఖ్యత ఎంత ఉందో, మనిషికి తలపై ఆయిల్ పెట్టుకోవడం కూడా అంతే ముఖ్యమైందన్నారు. తలలో ఉండే మెదడు సరిగా పనిచేయాలన్న నూనె రాయడం తప్పనిసరి అన్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# నేడు ఓరుగల్లుకు టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత రాక

**జెండా పండుగ, పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు**

**హనుమకొండ,జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత పర్యటనలు కొనసాగిస్తున్న తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత కల్వకుంట్ల కవిత నేడు(శనివారం) ఉమ్మడి వరంగల్ జిల్లాకు రానున్నారు. సింగరేణి బాయి బాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే పలు జిల్లాల్లో పర్యటిస్తున్న కవిత, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్, హనుమకొండ, పరకాల ప్రాంతాల్లో నిర్వహించనున్న టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమంలో టిఆర్ఎస్ చీఫ్ కవిత ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. టీఆర్ఎస్ వరంగల్, హనుమకొండ జిల్లాల ఇన్‌చార్జి లయన్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగత ఏర్పాట్లు చేపట్టాయి. కవిత పర్యటన సందర్భంగా పార్టీ జెండాలు, భారీ ర్యాలీలు, స్వాగత కార్యక్రమాలతో జిల్లాను పసుపు మయం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సన్నాహాలు చేస్తున్నారు. అదేవిధంగా హనుమకొండ బాల సముద్రం ప్రెస్ క్లబ్ సమీపంలో టిఆర్ఎస్ రాష్ట్ర నేత డా. నడిపెల్లి వెంకటేశ్వర్ రావు నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కల్వకుంట్ల కవిత ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం పార్టీ విస్తరణలో మరో కీలక ఘట్టంగా నిలవనుందని నాయకులు పేర్కొన్నారు. **ఓరుగల్లు షెడ్యూల్** ఉ॥ 7:00 గంటలకు 5 ఇంక్లైన్ మైన్ వద్ద గేట్ మీటింగ్, భూపాలపల్లి1 ఉవ 8:00 భూపాలపల్లి ఏరియా ఆసుపత్రి సందర్శనఉవ 10:00 టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ, బస్టాండ్ రోడ్, భూపాలపల్లిఉవ 11:30 టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ, పరకాల బస్టాండ్మ॥ 12:30 టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ, పోచమ్మ మైదాన్, వరంగల్ ఈస్ట్ మ॥ 1:00 కాకతీయ యూనివర్సిటీ ఎస్ ఐ డి సి వద్ద టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ1 మ॥ 1:30 వరంగల్ వెస్ట్ టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం, జెండా ఆవిష్కరణ బాలసముద్రం రోడ్ ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల ఇన్‌చార్జి లయన్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత పర్యటనను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.




# శాతవాహనలో "బిజినెస్ రీసెర్చ్ మెథడాలజీ" పుస్తకావిష్కరణ

**కరీంనగర్ జిల్లా జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** శాతవాహన విశ్వవిద్యాలయం వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "బిజినెస్ రీసెర్చ్ మెథడాలజీ" పుస్తకాన్ని ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ పరిపాలన భవనంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ పాల్గొనగా పుస్తక ప్రధాన రచయిత వాణిజ్యశాఖాధిపతి, ఓఎస్డీ టు వి సి డా. డి. హరికాంత్ , సహ రచయిత వాణిజ్య శాఖ పరిశోధక విద్యార్థి, గోదావరిఖని పీజీ కళాశాల అధ్యాపకుడు అనిల్ బోనాల రచించారు. ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, పరిశోధన పద్ధతులపై విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు ఉపయోగపడే విధంగా ఈ పుస్తకం రూపొందించడం అభినందనీయమని అన్నారు. పరిశోధన రంగంలో నాణ్యత పెంపొందించడానికి ఇలాంటి పుస్తకాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో అకాడమిక్ ప్రచురణలు రావడం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని అన్నారు. రచయితలు భవిష్యత్తులో మరిన్ని పరిశోధనాత్మక గ్రంథాలు వెలువరించాలని ఆకాంక్షించారు. డా. కె. తిరుపతి, డా. బి. నరేష్, డా. బి. పరశురాములు,డా. మనోజ్ కుమార్, కిషన్ పాల్గొని రచయితలను అభినందించారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

**చొప్పదండి శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం**

**రాబోయే 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలనే లక్ష్యం**

**ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి వలె కంకణ బద్ధులై పని చేయాలి- మేడిపల్లి సత్యం**

**కాబోయే బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ- వైద్యుల అంజన్ కుమార్**

**రాబోయే కాలానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ- ఆరేపల్లి మోహన్.**

**కరీంనగర్ టౌన్ జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ లో ఏర్పాటు చేసిన రాహుల్ గాంధీ జన్మదినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ గౌడ్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, లతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. యువ నాయకులు,లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను కరీంనగర్ నగరంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని, దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ 2004 నుండి ప్రస్తుతం పార్లమెంటు సభ్యుడిగా యూపీఏ హయాంలో 2004 నుండి 2014 వరకు అనేక చట్టాల రూపకల్పనలో, సంక్షేమ పథకాల రూపకల్పనలో రాహుల్ గాంధీ సలహాలు సూచనలు ఈ దేశానికి ఎంతగానో ఉపయోగపడ్డాయని, ఇన్ఫర్మేషన్ యాక్ట్ గాని, అదేవిధంగా ఉపాధి హామీ పథకం, రైతు ఎడ్యుకేషన్ లాంటి విప్లవాత్మక చట్టాల రూపకల్పనలో రాహుల్ గాంధీ సహకారం ఎంతో ఉంది అని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నియంతృత్వ పాలనకు నిరసనగా ఈ దేశ ప్రజలందరినీ ఐక్యమత్యం చేయాలని, దేశంలో ప్రజలందరూ కుల,మతాలకు అతీతంగా ఐక్య మత్యంగా ఉండాలని, కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుమారు నాలుగు వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేశారని, దేశ ప్రజలతో మమేకమైనటువంటి రాహుల్ గాంధీకి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ, భవిష్యత్తులో దేశానికి ప్రధానమంత్రి కావాలని, ఉన్నత విద్యావంతుడు,సమాజం పట్ల అవగాహన ఉన్న నాయకుడు, ఈ దేశానికి ప్రధానమంత్రి అయితే అందరూ సంతోషిస్తారని, 2029




ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలనే లక్ష్యంతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి వలె కంకణ బద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు.వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ.. కాబోయే బావి భారత ప్రధాని యువ నాయకులు, లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మేడిపల్లి సత్యం గారు ముఖ్య అతిథులుగా హాజరై కేకు కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేయడానికి కాంగ్రెస్ నాయకులు కంకణ బద్ధులై ముందుకు సాగాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నానని, రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ.. రాబోయే కాలంలో ప్రధాని అయ్యే రాహుల్ గాంధీ ప్రజల ఆకాంక్ష మేరకు పనిచేసే నాయకుడిగా గుర్తింపు పొందిన వారికి కరీంనగర్ జిల్లా పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం సివిల్ హాస్పిటల్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అర్షమల్లేశం రాజీవ్ గాంధీ బర్త్ డే కేకును కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మడుపు మోహన్, పులి ఆంజనేయులు, గౌడ్,కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, వెన్నం రజిత రెడ్డి,గడ్డం విలాస్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వరాల నర్సింగం, బొబ్బిలి విక్టర్, కామ్రెడ్డి రాంరెడ్డి, నిహాల్, వెన్న రాజ మల్లయ్య,కుంభాల రాజకుమార్, కొమ్మెర బోయిన సువీన్ యాదవ్, ఇమ్రాన్, దన్ను సింగ్, వసీం, షబానా మహమ్మద్, గడప శ్రీనివాస్, కోడూరు రవీందర్ గౌడ్, ఆకుల ఉదయ్, ముంద మహేష్, మాజీద్ అలీ ఖాన్, మాలోతు మహాలక్ష్మి, దిండిగాల మధు, వేల్పుల వెంకటేష్, అహమ్మద్ అలీ, కపిల్ మాధవ్, మాదాసు శ్రీనివాస్, ఇమ్రాన్ ఘని , పెంట శేఖర్, కాసెట్టి శ్రీనివాస్, ములకల కవిత, హస్తపురం తిరుమల, సుంకరి గణపతి, మన్నె జ్యోతి రెడ్డి, సమీ, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, అమీర్, హనీఫ్, స్వప్న శ్రీ, బత్తిని చంద్రయ్య గౌడ్, మూల జయపాల్, సత్తినేని శ్రీకాంత్, మూల కృష్ణారెడ్డి, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బండి శరణ్య, హైమద్, ముక్క భాస్కర్, గున్నాల రమేష్, కలీం మొద్దిన్, బషీరుద్దీన్, రంగా నాయక్, రాచర్ల పద్మ, సింగిరెడ్డి రామిరెడ్డి, ఫారూఖ్, గండి గణేష్, అక్బర్ పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి**




**తల్లాడ, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఏఐసీసీ అగ్ర నాయకులు లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తి కాపాడటం, సామాజిక న్యాయం సాధన కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు.దేశ యువత, రైతులు, కార్మికులు, మహిళలు, వెనుకబడిన వర్గాల సమస్యలను దేశవ్యాప్తంగా ప్రజల మధ్యకు తీసుకెళ్లి వారి గొంతుకగా నిలుస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. మండల కాంగ్రెస్ పార్టీ తరఫున రాహుల్ గాంధీకి మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ కాబోయే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, ఖమ్మం జిల్లా కమిటీ డిసిసి జనరల్ సెక్రెటరీ గోవిందు శ్రీనివాస రావు, మాజీ జెడ్పిటిసి ముకర ప్రసాద్, మాజీ ఎంపీపీ కంచపోగు వెంకటేశ్వర్లు, వెంకటగిరి సర్పంచ్ దీవెల



వెంకటేశ్వరరావు, దిరిశాల నరసింహారావు, మారెళ్ల మల్లికార్జునరావు, తుమ్మలపల్లి రమేష్, తాళ్ల జోసెఫ్, రాయల రాము, సామినేని రామ అప్పారావు, దుండేటి వీరారెడ్డి, షేక్ ఇమామ్ సాహెబ్, వెంకట నారాయణ రెడ్డి, పొట్టేటి జనార్ధన్ రెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, వేమిశెట్టి నాగన్న, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు కోసూరి వెంకటేశ్వర్లు( కేవీ), రావుల గోపి గౌడ్, మల్లవరం సర్పంచ్ కటిక కిరణ్, బొడ్డు వెంకటేశ్వర రావు, భూక్యా అంజయ్య, రత్తయ్య, జయరావు, నాగేశ్వరరావు, అన్నేం కోటి రెడ్డి పాల్గొన్నారు.

# ధన్గర్ వాడి పాఠశాలలో రాహుల్ గాంధీ బర్త్‌డే వేడుకలు

**• విద్యార్థులకు పెన్నులు, పండ్లు పంపిణీ చేసిన ఎన్.ఎస్.యు.ఐ నేత మొహమ్మద్ ఇమ్రాన్**







**కరీంనగర్ టౌన్ జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** లోక్‌సభ ప్రతిపక్ష నేత, జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా నేడు జిల్లా ఎన్ఎస్‌యుఐ మాజీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో నగరంలోని ధన్గర్ వాడి ప్రభుత్వ పాఠశాలలో బర్త్ డే కేక్ కట్ చేయడంతో పాటు విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్కులు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. మొహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ... "దేశ ప్రజల కోసం నిరంతరం పోరాడే యువనేత, రాజ్యాంగ పరిరక్షకుడు, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిలిచిన గొప్ప నాయకుడు మన రాహుల్ గాంధీ. భారత్ జోడో యాత్ర ద్వారా దేశాన్ని ఏకం చేసిన ఆయన స్ఫూర్తితో మేము ఈరోజు పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నాము. రాహుల్ గాంధీ ఎప్పుడూ విద్య, వైద్యం, ఉపాధిపై ప్రత్యేక దృష్టి పెడతారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అండగా నిలవాలన్నదే మా లక్ష్యం. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందాలని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాము. రాబోయే రోజుల్లో కూడా ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తూ, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని" ఆయన తెలిపారు. ఎన్ఎస్‌యుఐ నాయకులు కే. చేతన్ రెడ్డి, ఎండి సుఫియాన్, కే శివరామకృష్ణ, టి అరవింద్, కిరణ్, రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ బండలు మద్యం బాటిల్ స్వాధీనం

**సత్తుపల్లి, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన 20 గ్యాస్ బండలు 730 మద్యం బాటిల్స్ సీజ్ చేసినట్లు ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం ఎస్సై అశోక్ కుమార్, తన సిబ్బందితో కలిసి కాకర్లపల్లి రోడ్ లో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో గల దూబికుంట్ల వీర రాఘవులు అనే వ్యక్తి ఇంట్లో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గ్యాస్ బండలు, మద్యం బాటిల్స్ ఎక్కువ మొత్తంలో నిల్వ ఉంచినారని తెలిసింది. ఈ విషయం కల్లూరు ఏసీపీ వసుందర యాదవ్ కు వచ్చిన నమ్మకమైన సమాచారం పై బుగ్గపాడు గ్రామంలో దూబికుంట్ల వీర రాఘవులు ఇంట్లో తనిఖీ చేయగా ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేని 20 గ్యాస్ బండలు, 730 మద్యం బాటిళ్ళు ఉన్నాయని తెలిపారు. వెంటనే ఇద్దరు పంచులను పిలిపించి వారి సమక్షంలో అట్టి ఇంటి యజమానిని విచారించగా దూబికుంట్ల వీర రాఘవులు చెల్లి అయిన సాదు రాధిక బుగ్గపాడు అను ఆమె గత కొంతకాలం నుండి మా గ్రామంలో కిరాణా షాపు నడుపుచ్చున్నదని ఆమె కిరాణాషాపు నడపటం వలన వచ్చే ఆదాయం తన ఖర్చులకు సరిపోకపోవడంతో డబ్బులు సులువుగా సంపాదించాలని అనుకున్నాము అని అన్నారు. ఇటీవల యుద్ధ ప్రభావం వలన గ్యాస్ కు అధిక డిమాండ్ ఉండడంతో మేము ఇద్దరం కలిసి సత్తుపల్లి లో గ్యాస్, వివిధ వైన్ షాపుల వద్ద మద్యం బాటిల్స్




తెచ్చి వాటిని మా ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచి ఎక్కువరేటుకి అమ్ముచున్నామని తెలిపారు. నిందుతుల నుండి గ్యాస్ బండలు 20, లిక్కర్ బాటిల్స్ 730 వాటి విలువ 1,45,413 రూపాయలు ఉన్నాయని వెంటనే స్వాదీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేయడం జరిగింది అని ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు.

# శిక్షణా కార్యక్రమాలు విజయవంతం

**• జూన్ 20న వేంసూరులో కీలక శిక్షణ • అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావాలి: సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్**



**కల్లూరు, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమంలో భాగంగా 116-సత్తుపల్లి (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు మరియు తల్లాడ మండలాలలో జూన్ 16 నుంచి 19 వరకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి సంబంధిత అధికారులు, సిబ్బందికి దశలవారీగా శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా బిఎల్ఓ లు, సూపర్వైజర్లు, బిఎల్ఎ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల నిబంధనలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, క్షేత్రస్థాయి ధృవీకరణ తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా, జూన్ 20న వేంసూరు మండలంలోని రైతు వేదికలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మరో శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి బిఎల్వో లు సూపర్వైజర్లు, బిఎల్ఎ లు మరియు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలు బంగారు భవిష్యత్తుకు పునాది

**విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు: ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్.**

**చిట్యాల జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం నవాబుపేట ప్రాథమిక పాఠశాల (హెచ్/డబ్ల్యూ)లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా పాఠశాలలో చేరిన చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాసం చేయించి, అనంతరం చాక్లెట్లు మరియు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్,2 జతల యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన, క్రీడలు మరియు సహపాఠ్య కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అతి త్వరలోనే




ముఖ్య మంత్రి చేతుల మీదుగా 21 వస్తువులతో కూడా స్కూల్ కిట్ ను కూడా విద్యార్థులకు త్వరలోనే అందించబోతున్నట్టు కూడా తెలియచేశారు..కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి,ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న అన్ని రకాల సదుపాయాలను వినియోగించుకుంటూ, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దొడ్డ ఆదర్శ్, అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, వెంకటరమణ, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు."ప్రభుత్వ బడి బంగారు భవిష్యత్తుకు పునాది" అనే నినాదంతో విద్యార్థుల చేరికలను మరింత పెంచేందుకు పాఠశాల యాజమాన్యం కృషి చేస్తున్నట్లు తెలిపారు.



# ప్రాణదాతగా 'ఎక్మో' సాంకేతికత..

**- శ్వాసకోశ, గుండె వైఫల్య బాధితులకు యశోద హాస్పిటల్స్ పునర్జన్మ!**

**- అత్యాధునిక క్రిటికల్ కేర్‌తో వందలాది మందికి సంజీవనిగా సోమాజిగూడ యశోద ఆసుపత్రి!**

**- హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ విభాగం సీనియర్ వైద్యులు డాక్టర్ వై.సూర్య ప్రకాష్**




**ఖమ్మం ప్రతినిధి, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వైద్యశాస్త్రం సాధించిన అద్భుత ప్రగతి, మానవతా దృక్పథం తోడైతే మృత్యువుతో పోరాడుతున్న ప్రాణాలకు సైతం పునర్జీవనం లభిస్తుందని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ విభాగం సీనియర్ వైద్యులు డాక్టర్ వై.సూర్య ప్రకాష్ అన్నారు. శ్వాసకోశ, గుండె వైఫల్యంతో తీవ్ర ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు అత్యాధునిక వైద్య విధానాల ద్వారా అండగా నిలుస్తూ, వందలాది కుటుంబాలలో యశోద ఆసుపత్రి సరికొత్త వెలుగులు నింపింది.ఖమ్మం యశోద మెడికల్ సెంటర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రిటికల్ కేర్ విభాగం సీనియర్ వైద్యులు డాక్టర్ వై.సూర్య ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని, వైద్యరంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను, క్రిటికల్ కేర్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. "సాధారణ చికిత్సలు, మందులు పని చేయని అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో, రోగి ప్రాణాలను కాపాడటంలో 'ఎక్మో' (ఎక్స్ట్రా కార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్) సాంకేతికత ఒక సంజీవనిలా పనిచేస్తోందన్నారు. గుండె, ఊపిరితిత్తులు పూర్తిగా విఫలమైనప్పుడు.. ఈ ఎక్మో పరికరం బాహ్యంగా కృత్రిమ గుండెగా, ఊపిరితిత్తులుగా మారుతుందన్నారు. ఇది శరీరంలోని ముఖ్యమైన అవయవాలకు నిరంతరం ఆక్సిజన్‌ను అందిస్తూ, ఆయా అవయవాల పనితీరుకు పూర్తి మద్దతు ఇస్తుందని, తద్వారా రోగి శరీరం సహజంగా కోలుకోవడానికి అవసరమైన అమూల్యమైన సమయాన్ని వైద్యులకు అందిస్తుందన్నారు. ఇప్పటివరకు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ లో ఇలాంటి వందలాది క్లిష్టమైన కేసులను ఎక్మో ద్వారా విజయవంతంగా పరిష్కరించి, బాధితులకు పునర్జన్మను ప్రసాదించాం" అని భావోద్వేగంతో వెల్లడించారు. ఒకప్పుడు ప్రాణాలు దక్కడం అసాధ్యం అనుకున్న పారాక్వాట్ విషప్రభావం, తీవ్రమైన డ్రగ్ ఓవర్ డోస్ వంటి ప్రాణాంతక కేసుల్లో సైతం యశోద హాస్పిటల్స్ అద్భుత ఫలితాలను సాధిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక డయాలసిస్ విధానాలు, ఎక్మో థెరపీల సమ్మేళనంతో రోగులను మృత్యుముఖం నుండి క్షేమంగా బయటకు తీసుకురాగలుగుతున్నామని చెప్పారు. గత దశాబ్ద కాలంలో క్రిటికల్ కేర్ వైద్యరంగం సాధించిన అసాధారణ ప్రగతికి ఈ అత్యాధునిక విధానాలే నిదర్శనమని ఆయన కొనియాడారు.యశోద హాస్పిటల్స్ కేవలం వైద్యం అందించడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ మౌలిక సదుపాయాలు, మల్టీ డిసిప్లినరీ నిపుణుల బృందం, ఎవిడెన్స్–బేస్డ్ (నిరూపిత) ట్రీట్మెంట్ ప్రోటోకాల్స్‌తో రోగుల సేవలో నిరంతరం అంకితభావంతో పనిచేస్తోందని వైద్యులు తెలిపారు. ఐసీయూ వైద్యంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, ఆధునిక ఇంటెన్సివ్ కేర్ ప్రాణాలను ఎలా కాపాడుతుందో, రోగులు త్వరగా కోలుకోవడంలో ఇది ఎంతటి కీలక పాత్ర పోషిస్తుందో వివరించడానికే ఈ 'ఐసీయూ అవేర్నెస్' అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.మానవీయ విలువలతో కూడిన అత్యాధునిక వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే సంకల్పంతో యశోద హాస్పిటల్స్ ముందుకు సాగుతోందని వైద్యులు ముగించారు. ఈ విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ మేనేజర్ శ్రీధర్ రావు, అసిస్టెంట్ మేనేజర్లు పరమేశ్, నాగార్జున, బాలకృష్ణలు పాల్గొని ప్రసంగించారు.

# శాతవాహన విశ్వవిద్యాలయంలో "ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన" కార్యక్రమం









**కరీంనగర్ జిల్లా జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** 2047 నాటికి భారతదేశాన్ని నైపుణ్యాభివృద్ధి చెందిన దేశంగా, ప్రపంచానికి మానవ వనరులను అందించే దేశంగా తీర్చిదిద్ది, ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలపాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం "వికసిత్ భారత్" కార్యక్రమాన్ని అమలు చేస్తోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు.కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయంలో ప్రాంతీయ భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన" కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, వారిని ప్రోత్సహించడం ఈ పథక ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.యువశక్తి దేశ అభివృద్ధికి కీలకమని గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పలు ప్రోత్సాహక కార్యక్రమాలను చేపడుతున్నారని కొనియాడారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా సుమారు 15 లక్షల మంది యువతకు ప్రోత్సాహకాలు అందజేయడం జరిగిందని వెల్లడించారు.కరీంనగర్ జిల్లాకు చెందిన యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి రంగంలో ముందుకు రావాలని మేయర్ పిలుపునిచ్చారు. యువత సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు, ప్రోత్సాహకాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్, శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, అదనపు కలెక్టర్‌తో పాటుపలువురు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తలసేమియాకు బోన్‌మ్యారో చికిత్స శాశ్వత పరిష్కారం

- **ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్**
- **సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత హెచ్ఎల్ఏ పరీక్షలు**





**ఖమ్మం ప్రతినిధి, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు బోన్‌మ్యారో వైద్య చికిత్స మాత్రమ శాశ్వత పరిష్కారం అని, ఈ చికిత్స విజయవంతమైన కేసులు చాలా తక్కువగా ఉన్నాయని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని రితన్య డేకేర్ సెంటర్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు, వారి కుటుంబ సభ్యులకు హెచ్ఎల్ఏ(హ్యూమన్ ల్యూకోసైట్ యాంటిజెన్) వైద్య పరీక్షలు నిర్వహించారు. 15 కుటుంబాలకు సంబంధించి 45 మంది నుండి శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ మాట్లాడుతూ... తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సంకల్ప సంస్థ చేస్తున్న సేవలు శ్లాఘనీయమైనవని అన్నారు. తలసేమియాను శాశ్వతంగా నయం చేసే బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ (ఎముక మజ్జ మార్పిడి) చికిత్స కోసం రోగికి, దాతకు మధ్య జన్యుపరమైన పోలికలను గుర్తించేందుకు ఈ పరీక్షలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. వేలాది రూపాయల ఖర్చుతో కూడుకున్న ఈ హెచ్.ఎల్.ఏ పరీక్షలను పేద, మధ్యతరగతి కుటుంబాల కోసం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉచితంగా ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. చిన్న వయసులోనే ఈ పరీక్షలు పూర్తి చేసుకుని సరైన దాత లభిస్తే, ఆపరేషన్ విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతోనే ఈ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించామని, ల్యాబ్ ఫలితాల ఆధారంగా తదుపరి వైద్య సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జిల్లా కో–ఆర్డినేటర్ సతీష్‌కుమార్, ఆరోగ్యశ్రీ డీఎం డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ డి.నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పి.పావని, పి.ఉదయ్‌భాస్కర్, పి.రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

**- ప్రతి ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించాలి**

**- ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి**

**- డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి**

**- రఘునాథపాలెం మండలం కేంద్రంలో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమం ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ఖమ్మం ప్రతినిధి, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కు ప్రజలందరూ తమ పూర్తి వివరాలతో స్వచ్ఛందంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శుక్రవారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పొరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నారన్నారు. డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం, ఎన్నికల సిబ్బంది విధులు, పౌరుల భాగస్వామ్యం, ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై అవగాహన పెంచడం ద్వారా ప్రతి అర్హ పౌరుడు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావడానికి సహకరించాలని అధికారులు కృషి చేయాలన్నారు.బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అన్నారు. వివరాలు, కావాల్సిన ధృవీకరణలు బూత్ స్థాయి అధికారి సందర్శన సందర్భంగా సిద్ధం గా ఉంచాలన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి ప్రజలందరూ సంపూర్ణంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యతనివ్వండి

**- వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి**

**- నూతన ఆసుపత్రి అందుబాటుతో గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయి: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**ఖమ్మం ప్రతినిధి, జూన్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సత్వర మెరుగైన సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.పాలేరు నియోజకవర్గంలో శు క్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, కాన్పుల అపరేషన్ ధియేటర్, ప్రసుతి వార్డు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వాలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. ఔషధ నిల్వల గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అత్యవసర మందుల నిల్వాలు, చికిత్స విధానంలో ఏలాంటి ఆలస్యం లేకుండా వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. తిరుమలాయపాలెం ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో నూతనంగా 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాలకు ఉపయోగించే కాంక్రీట్, సిమెంట్, ఐరన్ ల నాణ్యత ను పర్యవేక్షించారు. హాస్పిటల్ లో గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. మండల, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు, పూర్తి చేసి, కావలసిన వైద్య పరికరాలు, మౌళిక సదుపాయాలు ఏర్పంచుకొని ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా. కృప ఉషశ్రీ, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యాధికారులు, సిబ్బందిలు ఉన్నారు.

# సమగ్ర పంటల విధానమే మేలు !



దేశంలో పంటల విధానంపై సమగ్రత లోపించింది. రైతులు తమకు తోచిన పంటలు వేస్తున్నారు. ధరల కోసం దేబిరిస్తున్నారు. ప్రభుత్వాలు వీలైనంత మేరకు కొంటున్నాయి. వీలుకాకపోతే చేతులెత్తేస్తున్నాయి. ముఖ్యంగా వరి, జొన్న, మక్కజొన్నలనే పండించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే దేశంలో ధాన్యం బాగా పోగయ్యింది. డిమాండ్ ఉన్న పంటలు వేయడం, సేంద్రియం వైపు మళ్లడంలో రైతులు ఇప్పటికీ వెనకడుగు వేస్తున్నారు. దీంతో సంప్రదాయ వరి పండిస్తూ చేతులు కాల్చుకుంటున్నారు. ఈ విధానం ముందుగా పోవాలి. ప్రభుత్వాలు కూడా రైతులను చైతన్యం చేయడం లేదా, ఫలానా పంటలు వేయండి అని చెప్పడం లేదు. తెలంగాణ రైతుల పరిస్థితి తీసుకుంటే ఇదే అర్థం అవుతోంది. సన్నాలు పండించిన వారికి గిట్టుబాటు ధరలు వస్తున్నాయి. మద్దతు ధరలను మించి కొంటున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మార్కెట్ యార్డులో సన్న వడ్లకు డిమాండ్ పెరిగింది. వరుసగా రెండ్రోజుల నుంచి 3వేలకు పైగానే మద్దతు ధరలు దక్కుతున్నాయి. ప్రభుత్వం కూడా సన్నాలు పండించాలని, ఏడు రకాలను తాజాగా గుర్తించింది. కానీ మండలాల వారిగా రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి, రైతుల పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాల్సి ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే కేంద్రం కూడా ధాన్యం మొత్తాన్ని కొనడానికి ముందుకు రావడం లేదు. టార్గెట్లు విధించి, ఆమేరకు ధాన్యం సేకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు చెబుతోంది. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఇలాగే జరిగింది. ఢిల్లీలో కూడా బిఆర్ఎస్ అధినేత, ఆనాటి సిఎం కెసిఆర్ ధర్నాకు దిగారు. అయినా నేటికీ మార్పు రాలేదు. అందువల్ల రాష్ట్రాలు తమకుతాముగా సమగ్ర పంటల విధానం అమలు చేయాలి. కేవలం ఉచిత విద్యుత్, రైతుభరోసా డబ్బులు వేస్తే సరిపోదు. ఏ పంటలు వేయాలో, వాటికి మార్కెటింగ్ ఎలా ఉంటుందో తెలియచేయాలి. ప్రభుత్వాల జోక్యం లేకుండానే రైతులు పంటలు అమ్ముకునే పరిస్థితిని తీసుకుని రావాలి.ఇక విషయానికి వస్తే ఖరీఫ్ ముంచుకొస్తున్న వేళ రబీ పంటల కొనుగోళ్లు ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో పంటల కొనుగోళ్లపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసింది. రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటామంటూ చెబుతూ వచ్చిన మంత్రులు, ఇప్పుడు ఊహించని రీతిలో ప్రకటన చేశారు. ధాన్యం, మక్కజొన్న, జొన్న, కందులు, పెసర్లు.. ఇలా పంట ఏదైనా సరే ఇక రాష్ట్ర ప్రభుత్వం తరఫున పంటలు కొనుగోలు చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. కేంద్ర ప్రభుత్వం ఎంత కొనాలని చెబితే అంతే కొంటామని, అంతకుమించి గింజ కూడా ఎక్కువ కొనేది లేదని స్పష్టంచేసింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇన్‌ఫార్మల్ క్యాబినెట్ సమావేశంలో పంటల కొనుగోళ్లపై సంచలన నిర్ణయం తీసుకున్నది. ధాన్యం, మక్కలు, జొన్నలు, కందులు, పెసర్లు ఇలా పంటల కొనుగోళ్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపైకి నెట్టేసింది. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఏ పంటనైనా సరే కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే కొనుగోలు చేస్తామని మంత్రి ఉత్తమ్ మీడియాకు చెప్పారు. పంటలకు మద్దతు ధరను కేంద్రమే నిర్ణయిస్తుంది కాబట్టి.. పంటల కొనుగోలు బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో ఇకపై రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయబోదనేది సుస్పష్టం. కేంద్రం కొనుగోలు చేస్తామని చెప్పిన పంటలను, కేంద్రం ఇచ్చిన కోటా మేరకే ఇక్కడ కేంద్రం ఇచ్చిన డబ్బులతో రైతుల నుంచి సేకరించి కేంద్రానికి అందిస్తుంది. అంతేగానీ ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కోటాకు మించి పంటలు ఉత్పత్తి అయితే ఆ పంటలను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులతో కొనుగోలు చేయబోదు. పంటల కొనుగోళ్లలో కేంద్రం కోటా పూర్తికాగానే ఆ కేంద్రాలను మూసివేస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంతో పాటు ఇతర పంటలు ఉన్నా ఇక నుంచి ప్రభుత్వం పట్టించుకోదు. మొత్తంగా ఇదే విషయం అర్థం అవుతోంది. ఇలాంటి సమయంలో ఏం చేయాలన్నది కూడా ప్రభుత్వం ప్రకటించాలి. ఎంతమేరకు వరి వేయాలో, అదికూడా ఏ రకం వేయాలో రైతులకు చెప్పాలి. ఏయే జిల్లాల్లో వరి వేయాలో, వేయకూడదో కూడా నిర్ణయించాలి. నిజానికి ధాన్యం సేకరణ బాధ్యత కేంద్రానిదే. కేంద్రం ఆదేశాల మేరకే రాష్ట్రాలు ధాన్యం సేకరణ చేసి, ఎఫ్‌సిఐకి అప్పగిస్తుంది.

ఈ క్రమంలో ÷ాష్ట్రంలోని వివిధ పంటలను కేంద్ర ప్రభుత్వం కొంత మేరకే కొనుగోలు చేస్తుంది. ఉత్పత్తి అయిన ధాన్యంలో మూడో వంతు మాత్రమే కొంటుంది. ఇక పెసర్లు, కందులు, జొన్నలు, సన్‌ఫ్లవర్, సోయాబీన్ వంటి పంటలను మొత్తం ఉత్పత్తిలో 25శాతం మాత్రమే కొనుగోలు చేస్తుంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వానికి అవసరముండి, పంట ఎక్కువగా ఉంటే మరో 5-10శాతం వరకు కొనుగోలుకు అనుమతి ఇస్తుంది. ఒత్తిడి తెచ్చినర రాష్ట్రాలకే ఈ వెసులబాటు ఉంటుంది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం.. మక్కలను మాత్రం అసలే కొనుగోలు చేయదు. ఎంత ఉత్పత్తి అయినా సరే ఒక్క గింజ కూడా కొనుగోలు చేయదు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తన కోటా కింద కొనుగోలు చేయగా మిగిలిన పంటలను కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. కేంద్రం తన కోటా మేరకు కొనుగోలు చేసిన తర్వాత మిగిలిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తే రైతులు ఏం కావాలన్నది ఆలోచన చేయాలి. అందువల్ల పంటల విధానం అమల్లోకి రావాలి. ఏయే పంటలు వేయాలో, ఎంత విస్తీర్ణంలో వేయాలో ప్రభుత్వం నిర్ణయించాలి. అందుకు తగ్గట్లుగా ఎరువుల,విత్తనాలు సరఫరాచేసి, ఆయా పంటలనే ప్రోత్సహించడం ద్వారా సంక్షోభాన్ని అధిగమించవచ్చు.

# కేంద్రానిది అప్పుడూ,ఇప్పుడూ మొండివైఖరే

**కేసిఆర్ రైతులకు అండగా ధాన్యం కొనుగోళ్లు**

**12 వేల కోట్లు ధాన్యం కొనుగోళ్లకు కేటాయించారు**

**మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి**




**నిజామాబాద్,జూన్19:** ధాన్యం కొనుగోళ్లలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కేంద్రం కక్షపూరితంగా వ్యవహరించిందని, అయినా ఆనాటి సిఎం కెసిఆర్ ఏనాడూ రైతులకు అన్యాయం చేయలేదని, మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు అండగా నిలిచి ఊరూరా కొనుగోలు కేంద్రాలతో పంటలు కొనుగోలు చేయించిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉత్పత్తి అయిన మొత్తం ధాన్యంలో 3వ వంతు, ఇతర పంటల్లో 25శాతం కొనుగోలు చేయడం ఇప్పుడే అమలుచేసిన కొత్త విధానం కాదు. నాడు బీఆర్ఎస్ సర్కార్ హయాంలోనూ కేంద్ర ప్రభుత్వం ఇదే వైఖరిని అవలంబించింది. రాష్ట్రంలో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయబోమని అనేక ఇబ్బందులకు గురిచేసింది. ఒక దశలో అప్పటి సీఎం కేసీఆర్ ఏకంగా కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ రైతుల తరఫున పెద్ద పోరాటమే చేశారు. అయినప్పటికీ కేంద్రం తెలంగాణ రైతుల పట్ల తన వివక్షను వీడలేదని గుర్తు చేశారు. ఉత్పత్తి అయిన మొత్తం పంటను కేంద్రమే కొనుగోలు చేయాలని తామూ పోరాడామని అన్నారు. కేంద్రం నిరాకరించినా రాష్ట్రం ముందుకు వచ్చి ధాన్యం సేకించిందని వేముల అన్నారు.కానీ ప్రస్తు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదని చెబుతున్నది. ఈ నేపథ్యంలో ఓ వైపు కేంద్రం 25శాతం పంటల్ని మాత్రమే కొనుగోలు చేయడం, మిగిలిన పంటను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరాకరిస్తుండటంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరకంగా మారింది. పంటల కొనుగోళ్లపై ఇటు రాష్ట్రం, అటు కేంద్రం చేతులెత్తేస్తుండటంతో మిగిలిన పంట పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. మిగిలిన పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలనే ప్రశ్నలు ఉత్పత్తి అవుతున్నాయి. బహిరంగ మార్కెట్లో విక్రయిద్దామంటే మద్దతు ధర దక్కే పరిస్థితి లేదు. తప్పని పరిస్థితుల్లో విక్రయించిన రైతులు నష్టాలు మూటగట్టుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతువ్యతిరేక చర్యలతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఉత్పత్తుల విక్రయం దైవాధీనంగా మారిందని అన్నారు. పెట్టుబడి పెట్టి పంటలు పండించిన రైతులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కేంద్ర సహాయ నిరాకరణతో రాష్ట్ర రైతుల కోసం నాడు కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. కేంద్రం కొనుగోలు చేయని పంటలను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులతో మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినా, ఇవ్వకపోయినా, కొనుగోలు చేసినా, చేయకపోయినా రైతులు పండించిన మక్కలు, జొన్నలు, కందులు, పెసర్లు, సోయాబీన్, శనగలు, సన్‌ఫ్లవర్ పంటలను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసింది. ఇందుకోసం ఏకంగా రూ.12వేల కోట్లను ఖర్చు చేసింది. ముఖ్యంగా కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో బహిరంగ మార్కెట్లో పంటలు కొనుగోలు చేసే దిక్కులేక రైతులు విలవిల్లాడిపోతే రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా అన్ని పంటలను మొత్తం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉండగా పంటల కొనుగోళ్లపై కాంగ్రెస్ పార్టీ చేసిన రాద్ధాంతం అంతాఇంతా కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం పంటలు కొనుగోలు చేయకపోతే రాష్ట్రం ప్రభుత్వం ఏం చేస్తుందని, రైతుల పంటలు కొనుగోలు చేసేందుకు కూడా పైసలు లేవా అంటూ నాటి పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి ప్రశ్నించిన విషయం గుర్తు చేశారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి పంటనూ మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని, అంతేకాదు.. మద్దతు ధరకు అదనంగా బోనస్ కూడా చెల్లిస్తామని ప్రకటించారు. తీరా అధికారంలోకి వచ్చిన రెండున్నరేండ్లలోనే పంటల కొనుగోళ్లపై చేతులెత్తేసిందని మండిపడ్డారు. నాడు పదేండ్ల పాటు రైతులకు ఇబ్బందుల్లేకుండా కేసీఆర్ పంటలు కొనుగోలు చేస్తే.. ఇప్పుడు రేవంత్ సర్కార్ రెండున్నరేండ్లకే తమ వల్ల కాదని చేతులెత్తేసిందని అన్నారు. ఉత్పత్తి చేసిన మొత్తం పంటలను కొనుగోలు చేయాలని, లేకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చిరించారు.

# బాలయ్య సినిమాలో కాజల్.. ఫస్ట్ లుక్ విడుదల




నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'ఎన్‌బీకే111' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోందని టీమ్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. అంతేకాదు, ఈరోజు కాజల్ బర్త్‌డే సందర్భంగా ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.ఎప్పుడూ అల్ట్రా గ్లామరస్‌గా కనిపించే కాజల్.. ఈ పోస్టర్‌లో పక్కా డీసెంట్ అండ్ ఇంటెన్సివ్ లుక్‌లోకి మారిపోయింది. నీలిరంగు గళ్ళ చీర, కళ్లద్దాలు పెట్టుకుని, జుట్టు ముడివేసి ఒక పవర్‌ఫుల్ ప్రభుత్వ అధికారిణిలాగా లేదా ఒక సీరియస్ లాయర్ లాగా కనిపిస్తోంది. ఆమె వెనుక ఉన్న పాత రోజుల నాటి ఆఫీస్ సెటప్, టేబుల్‌పై ఉన్న ఫైళ్లు చూస్తుంటే.. బాలయ్య సినిమాలో కాజల్ క్యారెక్టర్‌కు చాలా వెయిట్ ఉందని అర్థమవుతోంది.

గతంలో బాలయ్య-గోపీచంద్ మలినేని కాంబోలో వచ్చిన 'వీరసింహారెడ్డి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో మనకు తెలిసిందే. ఇప్పుడు అదే కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. ఈ భారీ యాక్షన్ డ్రామాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.



# లవ్ గురూగా మారిన రాజమాత..

## రమ్యకృష్ణ హోస్ట్‌గా డేటింగ్ రియాలిటీ షో!


రాజమాత శివగామిగా పాన్ ఇండియా స్థాయిలో మెప్పించిన సీనియర్ నటి రమ్యకృష్ణ సరికొత్త అవతారంలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యారు. లవ్ ఫెయిల్ అయిన వారి కోసం ఆమె 'లవ్ గురూ'గా మారి సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు.

ప్రముఖ నిర్మాణ సంస్థ 'బానిజే ఏషియా' సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న తమిళ డేటింగ్ రియాలిటీ షో 'సెకండ్ లవ్'కు రమ్యకృష్ణ హోస్ట్‌గా వ్యవహరించనున్నారు. ఈ షో త్వరలోనే ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమ్ కానుంది.జీవితంలో ప్రేమ విఫలమై, బ్రేకప్ లేదా విడాకులతో బాధపడుతూ ఒంటరిగా ఉన్న 12 మంది సింగిల్స్ (యువతీ యువకులు) ఈ షోలో కంటెస్టెంట్లుగా పాల్గొంటారు. గత చేదు జ్ఞాపకాలను మర్చిపోయి, తమ జీవితంలో రెండోసారి ప్రేమను వెతుక్కునేందుకు ఈ షో వారికి ఒక వేదిక కానుంది. ఒకే విల్లాలో ఉండే ఈ కంటెస్టెంట్లు రకరకాల టాస్కులు, భావోద్వేగపూరితమైన చర్చల ద్వారా ఒకరినొకరు అర్థం చేసుకుంటారు.

హోస్ట్‌గా రమ్యకృష్ణ ఈ 12 మంది కంటెస్టెంట్ల భావోద్వేగాలను పంచుకుంటూ వారు మళ్లీ మనసు విప్పి ప్రేమించడానికి ఒక మార్గదర్శిగా తోడుంటారు. షో ముగిసే సమయానికి వారు తమకు నచ్చిన భాగస్వామిని ఎంచుకుని సరికొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చు.

ఈ షోకు సంబంధించిన అఫీషియల్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. ఇందులో గాయపడిన గుండెకు రమ్యకృష్ణ ప్యాచ్-అప్ చేస్తూ కనిపిస్తున్న లుక్ ప్రేక్షకులు, ముఖ్యంగా నేటి జెన్-జీ యూత్‌ను బాగా ఆకట్టుకుంటోంది. 'మరో అవకాశం.. మరో ప్రేమకథ' అనే క్యాప్షన్‌తో ఈ షోపై ఆసక్తిని పెంచేశారు.ఓ ఓటీటీలోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇస్తూనే మరోవైపు సినిమాల్లోనూ రమ్యకృష్ణ బిజీగా ఉన్నారు. సూపర్ స్టార్ రజినీకాంత్ సరసన ఆమె నటించిన బ్లాక్‌బస్టర్ సినిమా 'జైలర్' సీక్వెల్ 'జైలర్ 2'లో నటిస్తున్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రాబోతున్న ఈ క్రేజీ సీక్వెల్‌లో ఆమె తన పాపులర్ 'విజయ ముత్తువేల్ పాండియన్' పాత్రను మరోసారి పోషిస్తున్నారు. ఈ సినిమాలో ఎస్.జె. సూర్య కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు.

# నార్నే నితిన్ 5.. క్రేజీ పోస్టర్ లో ఎన్టీఆర్ కూడా




వరుస విజయాలతో టాలీవుడ్ లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు యంగ్ హీరో నార్నే నితిన్. ప్రతి సినిమాలోనూ తనదైన నటనతో యూత్ కు బాగా కనెక్ట్ అవుతున్నాడు. లేటెస్ట్ గా తన కెరీర్ లో 5వ ప్రాజెక్ట్ కు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చేసింది. పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన కొత్త పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ను ప్రతిష్టాత్మక కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత వెంకట్ కే నారాయణ ఎంతో గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. యశ్, మెగాస్టార్ లాంటి హీరోలతో భారీ బడ్జెట్ సినిమాలను నిర్మిస్తున్న ఈ నిర్మాణ సంస్థ ఇప్పుడు నార్నే నితిన్ తో చేతులు కలపడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. గతంలో జూనియర్ లాంటి సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న రాధాకృష్ణ రెడ్డి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.ర్శకుడు రాధాకృష్ణ రెడ్డి ఈ సినిమాను పూర్తి స్థాయి యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కించబోతున్నాడు. సినిమా అనౌన్స్మెంట్ కోసం డిజైన్ చేసిన పోస్టర్ ఐడియా నిజంగా నెక్స్ట్ లెవెల్ లో ఉందని చెప్పాలి. రెగ్యులర్ గా వచ్చే ఫస్ట్ లుక్ ఫార్మాట్ కు పూర్తి భిన్నంగా ఒక ఇన్స్టాగ్రామ్ పోస్ట్ లాగా దీన్ని క్రియేట్ చేశారు. నీలిరంగు ఆకాశం బ్యాక్ డ్రాప్ లో కనిపిస్తున్న ఈ పోస్టర్ చూడగానే మంచి ఫ్రెష్ ఫీల్ ఇస్తుంది. ఆ పోస్టర్ లో హీరో నితిన్ క్యాజువల్ డ్రెస్ లో ఒక గోడ మీద కూర్చుని చాలా రిలాక్స్డ్ గా కిందకు చూస్తున్నాడు. అతనికి ఎదురుగా ఎర్రటి డ్రెస్ లో ఉన్న ఒక అందమైన అమ్మాయి నిలబడి ఉంది. ఆమె కేవలం వెనక వైపు నుంచి మాత్రమే కనిపిస్తోంది. ఆమె తన చేత్తో ఇన్స్టాగ్రామ్ లోని హార్ట్ సింబల్ ను టచ్ చేస్తున్నట్లుగా పోస్టర్ ను డిజైన్ చేసిన తీరు భలేగా సెట్ అయింది.ఈ క్యూట్ పోస్టర్ చూస్తేనే ఇది పక్కా రొమాంటిక్ లవ్ స్టోరీ అని మనకు ఇట్టే అర్థమైపోతుంది. ఇక ఇందులో రాసిన క్యాప్షన్ కూడా నెటిజన్లను విపరీతంగా అట్రాక్ట్ చేస్తోంది. ఆకాశంలో ఉంటది మూను.. నువ్వే నా లైఫ్ కి క్వీను అంటూ రాసిన ఆ కొటేషన్ ఫన్నీగా ఉంది. దానికి తోడు వాడిన క్రేజీ హ్యాష్ ట్యాగ్స్ యూత్ కు కనెక్ట్ అవుతున్నాయి. ఇందులో కామెడీ, ఎమోషన్స్ గట్టిగానే ఉండబోతున్నాయని క్లారిటీ వచ్చేసింది. ఈ పోస్టర్ లో మేకర్స్ వాడిన మరో మాస్టర్ స్ట్రోక్ ఏంటంటే.. గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ఈ పోస్ట్ ను లైక్ చేసినట్లుగా అందులో చూపించారు. లైక్డ్ బై జూనియర్ ఎన్టీఆర్ అని అక్కడ ప్రింట్ చేయడం ఫ్యాన్స్ కు మంచి కిక్ ఇస్తోంది. నార్నే నితిన్ కు బెస్ట్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన ఈ ప్రాజెక్ట్ లో నటించే మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.

# వెంకటేష్ డబుల్ ధమాకా..

## 100 రోజుల్లో 2 సినిమాలు!



విక్టరీ వెంకటేష్ రూటే సపరేట్ ఎలాంటి హడావుడి, ఆర్భాటం లేకుండా సైలెంట్‌గా బాక్సాఫీస్ హిట్లు కొట్టడం ఆయనకు మాత్రమే సాధ్యం. సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లు అందుకుని ఫుల్ ఫామ్‌లో ఉన్న వెంకీ.. ఇప్పుడు తన అభిమానులకు సరికొత్త డబుల్ ట్రీట్ ఇవ్వడానికి రెడీ అయ్యారు. కేవలం 100 రోజుల గ్యాప్‌లోనే రెండు భారీ సినిమాలతో థియేటర్లలో సందడి చేస్తూ బాక్సాఫీస్ వద్ద డబుల్ ధమాకా సృష్టించబోతున్నారు. ఆ వివరాలు చూద్దాం.

దసరా బరిలో ఆదర్శ కుటుంబం: వెంకటేష్ సోలో హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఆదర్శ కుటుంబం' ఒకటి. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. భారీ తారాగణం, ప్యూర్ ఫ్యామిలీ ఎమోషన్స్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న దసరా మరియు గాంధీ జయంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. త్రివిక్రమ్ మార్క్ డైలాగులు, వెంకీ టైమింగ్ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానున్నాయి.సంక్రాంతి విందుగా 'వెంకీ - అనిల్' 5వ చిత్రం: 'ఆదర్శ కుటుంబం' విడుదలైన సరిగ్గా 100 రోజుల గ్యాప్‌తో వెంకటేష్ మరో భారీ సినిమాతో జనం ముందుకు రానున్నారు. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో గురువారమే ఘనంగా ప్రారంభమైన ఈ చిత్రం 2027 సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది. ఎఫ్2, ఎఫ్3 లాంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత వీరి కాంబోలో వస్తున్న ఐదో సినిమా ఇది. ఈసారి నందమూరి కళ్యాణ్ రామ్ కూడా తోడవడంతో థియేటర్లలో నవ్వుల పండగ గ్యారెంటీ అనిపిస్తోంది.



# మోనాల్! స్టైలిష్ కమ్‌బ్యాక్

గుజరాతీ భామ మోనాల్ గజ్జర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. అల్లరి నరేష్ 'సుడిగాడు' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత 'బిగ్‌బాస్ తెలుగు సీజన్ 4'తో తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ భామ సాంప్రదాయ చీరకట్టులో దేవలోక రంభలా కనిపించే మోనాల్, అటు మోడరన్ డ్రెస్సుల్లోనూ తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తుంటుంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఆల్-బ్లాక్ మోడరన్ అవుట్‌ఫిట్ పిక్స్, దానికి పెట్టిన ఒక పవర్‌ఫుల్ క్యాప్షన్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం..ఆల్-బ్లాక్ డ్రెస్‌లో మోనాల్ మెరుపులు: తాజా ఫొటోషూట్‌లో మోనాల్ గజ్జర్ స్టైలిష్ అండ్ మోడరన్ ఆల్-బ్లాక్ కో-ఆర్డ్ సెట్‌లో మెరిసిపోయింది. డీప్ ప్లంగింగ్ వీ-నెక్లైన్, నడుము భాగంలో కటౌట్ డిజైన్, కింద ఫ్లేర్డ్ రఫుల్డ్ పెప్లమ్ హెమ్‌తో ఉన్న స్లీవ్‌లెస్ టాప్ ఆమెకు పర్ఫెక్ట్ లుక్ ఇచ్చింది. ఇక దీనికి మ్యాచింగ్‌గా హై-వైస్టెడ్, ఫ్లోవీ వైడ్-లెగ్ బ్లాక్ ట్రౌజర్స్ ధరించి తన టాప్ స్టైలింగ్‌ను మరింత బ్యాలెన్స్ చేసింది. ఈ మోడరన్ దుస్తుల్లో మోనాల్ గ్లామర్ నెక్స్ట్ లెవెల్‌లో ఉందంటున్నారు ఫ్యాన్స్.

# శ్రీను వైట్ల దర్శకత్వంలో 'జార్జ్ క్రిష్'



ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'భోగి' చిత్రంతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాను ఆగస్టు 28న థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. 'భోగి' షూటింగ్ పూర్తి కాగానే, శర్వానంద్... డైరెక్టర్ శ్రీను వైట్ల దర్శకత్వంలో ఒక అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను పట్టాలెక్కించనున్నాడు. ఇక ఈ నూతన చిత్రానికి సంబంధించిన ఆఫీస్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం బుధవారం జూబ్లీ హిల్స్‌లో ఘనంగా జరిగింది. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకోగా, ఈ ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు 'జార్జ్ క్రిష్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో శర్వానంద్ సరసన యంగ్ బ్యూటీ ప్రీతి ముకుందన్‌ను హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్రాన్ని అనిల్ సుంకర నిర్మించనుండగా ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఆగస్టు నెలలో ప్రారంభం కానుంది. శర్వానంద్, -శ్రీను వైట్ల కాంబినేషన్‌లో వస్తున్న ఈ ఎంటర్‌టైనర్‌ను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.